News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :199 | ఖమ్మం | మంగళవారం, ఆగస్టు 25, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# తెలంగాణకు అవమానం

- అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణపై సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం
- వ్యక్తిగా రేవంత్‌రెడ్డికి అనుమతి నిరాకరించడం కాదు.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే
- మోదీ గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు.. ప్రధానిగా కాదు
- గుజరాత్ సీఎం అమెరికా,కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు
- తెలంగాణ ముఖ్యమంత్రికి అనుమతి నిరాకరిస్తారా?
- రాష్ట్ర బీజేపీ నేతలు గుజరాత్‌కు,మోదీకి బానిసలుగా ఉంటారా?
- కిషన్ రెడ్డి జన్మలో సీఎం కాగలడా?
- ప్రధానికి తెలియకుండా అనుమతి నిరాకరించడం జరుగుతుందా?
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం



హైదరాబాద్

'తెలంగాణ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం.. వ్యక్తిగా రేవంత్‌రెడ్డికి అనుమతి నిరాకరించడం కాదు.. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం, తిరస్కరణ. దీనికి కారణం గుజరాత్ ఆధిపత్యం. దేశ ప్రధాని మోదీ ఇంకా గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు తప్ప భారత ప్రధాని అన్న విషయ విజ్ఞానంతో వ్యవహరించడం లేదు. ఇది తెలంగాణకు జరిగిన అవమానం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి రేవంత్ సోమవారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'సీఎం హోదాలో అభివృద్ధి కోసం చేసే పర్యటనను అడ్డుకుని తెలంగాణ పట్ల కేంద్రం స్పష్టమైన వివక్ష ప్రదర్శించింది. ఈ అంశాన్ని మా నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ఇతర నాయకులంతా పార్లమెంటులో లేవనెత్తుతారు. ఇది ఆషామాషీగా తీసుకునే విషయం కాదు' అని సీఎం మండిపడ్డారు. 'తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో వెళ్తున్నామని గతంలో నేను, డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు విదేశాలకు వెళ్లేటప్పుడు పెట్టిన విధానంలోనే దరఖాస్తు పెట్టాం. రాజకీయ కోణంలో అనుమతిని తిరస్కరిస్తున్నట్టు విదేశాంగ శాఖ జవాబు ఇచ్చింది. రాజకీయ

- మిగతా3లో



# జంతర్ మంతర్ ప్రొటెస్ట్

- మహిళా నిరసనకారుల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత: సుప్రీంకోర్టు
- జంతర్ మంతర్ నిరసనలు
- మహిళల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విచారణ కమిటీకి సీజేఐ ఆదేశం



# భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?

- రాహుల్‌పై సీఎం యోగి ఫైర్
- రాహుల్ గాంధీపై యోగి ఆదిత్యనాథ్ ఘాటు విమర్శలు
- మనుస్మృతిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన యూపీ సీఎం
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి భారత సంప్రదాయాలను అవమానిస్తున్నారని ఆరోపణ

# కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు

- ట్రంప్ సంచలన నిర్ణయం
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త టారిఫ్‌లు అమలు
- కెనడా వల్లే తమకు వాణిజ్య లోటు వస్తోందన్న ట్రంప్
- అమెరికా నిర్ణయంపై ప్రతీకార చర్యలకు కెనడా సిద్ధం



## సాంకేతిక ఆధారిత ప్రొఫెషనల్ సేవలకు

# అంతర్జాతీయ హబ్‌గా హైదరాబాద్

- వృత్తిపరమైన సేవలతో సహా అనేక రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం వేగంగా విస్తరిస్తోంది
- ఇది అపారమైన అవకాశాలను సృష్టిస్తూనే కొత్త సవాళ్లను కూడా ముందుకు తెస్తోంది
- సంస్థ సేవలు వివిధ దేశాల్లోని పలు న్యాయ విభాగాలను కవర్ చేయనున్నాయి
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్

అంతర్జాతీయ న్యాయ నైపుణ్యాన్ని కృత్రిమ మేధ సాంకేతికతతో అనుసంధానం చేస్తూ, వివిధ దేశాలకు సంబంధించిన న్యాయ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'కవేటి ఇంటర్నేషనల్ ఏఐ ఫర్మ్' హైదరాబాద్ కార్యాలయాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ న్యాయ సేవలకు సంబంధించిన వినూత్న సంస్థ హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వృత్తిపరమైన సేవలతో సహా అనేక రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం వేగంగా విస్తరిస్తోందని, ఇది అపారమైన అవకాశాలను సృష్టిస్తూనే కొత్త సవాళ్లను కూడా ముందుకు తెస్తోందన్నారు. అందువల్ల ఏఐ వినియోగంలో బాధ్యత,

- మిగతా3లో

## 24 నుంచి 36 గంటల్లో

# సమస్యల పరిష్కారం

- 22ఏ నిషేధిత భూములపై మంత్రి పొంగులేటి
- గత కొన్ని రోజులుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- ఆర్డర్స్ అన్నీ సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాం
- 22ఏ బాధితులకు న్యాయం చేస్తాం
- స్లాట్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మంది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తున్నాం
- నిషేధిత భూముల జాబితాలో మావి ఉన్నాయి అంటూ ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా సమస్య సృష్టించాలని చూస్తున్నాయి



హైదరాబాద్

సంచలనంగా మారిన 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపై గత కొన్ని రోజులుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములు, నిషేధిత భూములు కాకున్నా ఈ జాబితాలో ఉండి, స్లాట్ బుక్ చేసుకున్న భూముల సమస్యను 24 గంటల నుంచి 36 గంటల్లో పరిష్కరిస్తామన్నారు. ఆర్డర్స్ అన్నీ సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామని, 22ఏ బాధితులకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. స్లాట్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మంది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిషేధిత భూముల జాబితాలో మావి ఉన్నాయి అంటూ ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా సమస్య సృష్టించాలని చూస్తున్నాయని మండిపడ్డారు. కొన్ని నిజాలున్నప్పటికీ, అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ప్రతి సోమవారం జిల్లాలకు చెందిన

- మిగతా3లో

## నీటి పంపిణీపై నిర్ణయం తీసుకోకుండానే

# కేఆర్ఎంబీ సమావేశం వాయిదా

- హైదరాబాద్ జలసౌధలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ
- కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ అధ్యక్షతన సమావేశం
- శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు, రెండు రాష్ట్రాల అవసరాలపై చర్చ



# తెలంగాణకు అవమానం

-మొదటిపేజీ తరువాయి




కారణం ఏమిటని మోదీని ప్రశ్నిస్తున్నా. మీరు (మోదీ) ఎన్నో దేశాల పర్యటనకు వెళ్లారు. మీ సొంత రాష్ట్రం గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ఆగస్టు 17 నుంచి 24 వరకు 8 రోజుల పాటు అమెరికా, కెనడాలో పర్యటించి వైబ్రెంట్ గుజరాత్ అనే పాలసీని ప్రమోట్ చేయడానికి, రోడ్ షోలు చేసి, పెట్టుబడులు పెట్టాలని కోరడానికి అనుమతిచ్చారు. అదే తెలంగాణ రైజింగ్--2047 పాలసీలో భాగంగా విద్య, క్రీడలు, పెట్టుబడుల కోసం సీఎంగా అమెరికా పర్యటనకు వెళ్తానంటే నిరాకరిస్తారు. ఇంగ్లండ్, అమెరికా రెండింటికీ ఒకే విధానం, ఒకే అంశాలతో విదేశీ పర్యటన తలపెట్టాను. నిజంగా నా విదేశీ పర్యటనలో విషయం లేదనకుంటే ఇంగ్లండ్‌కు అనుమతి ఎందుకు ఇచ్చారు? అమెరికా పర్యటనకు ఎందుకు తిరస్కరించారు?' అని రేవంత్ కేంద్రంపై మండిపడ్డారు.

**మోదీకి బానిసలుగా ఉంటారా?**

'అమెరికా పర్యటనకు అనుమతి తిరస్కరిస్తూ కేంద్రం రాజకీయ కారణాలను అపాదించడాన్ని తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండించాలి. గుజరాత్‌ను సమర్థించి మోదీ, గుజరాత్ చేతుల్లో కట్టుబానిసలుగా బతకదలుచుకున్నారా? తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటదలుచుకున్నారా? అని బీజేపీ తెలంగాణ ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నా. తెలంగాణకు పెట్టుబడులు వస్తే గుజరాత్‌కు పోవేమో, గుజరాత్ అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందనే కుట్రతో నా పర్యటనను అడ్డుకున్నారు. దీనిపై నేను స్పందించి విదేశీ వేదికపై నుంచి మాట్లాడి ఉంటే.. చూసినవా, దేశ ద్రోహి, విదేశాల్లో భారత దేశ గౌరవానికి భంగం కలిగించిండు అని విమర్శిస్తారనే ఇక్కడికి వచ్చాక ఖండిస్తున్నం. కేంద్రం తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని సీఎం అన్నారు.

**లక్ష్యాన్ని ఆపలేరు..**

'ఇంగ్లండ్‌లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి వెళ్లే వారు ఒక బృందాన్ని హైదరాబాద్‌కు పంపించి ఇక్కడ తమ క్యాంపస్ ప్రారంభించడానికి పరిస్థితులను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి వెళ్తే ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో స్వల్పకాలిక కోర్సులు, భారత్ ఫ్యూచర్ సిటీలో ఆక్స్‌ఫర్డ్ క్యాంపస్ ఏర్పాటును పరిశీలిస్తామన్నారు. యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబద్‌లో తమ క్యాంపస్ ఏర్పాటుకు అంగీకరించారు. లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో మాట్లాడితే షార్ట్ టర్మ్ కోర్సులను ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో ప్రారంభిస్తామన్నారు. అమెరికాలో సైతం బోస్టన్‌లోని హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్, ఎంఐటీ క్యాంపస్, నార్త్ ఈస్టర్న్ క్యాంపస్, వర్జీనియా టెక్ యూనివర్సిటీ వెళ్లాల్సి ఉండే. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా ఐవీ లీగ్‌లోని టాప్ --10 వర్సిటీలను తెలంగాణకు తీసుకురావాలన్నది నా లక్ష్యం. మీరు నా పర్యటనను అడ్డుకున్నారు.. కానీ నా లక్ష్యాన్ని ఆపలేరు. అందుకే అధికారులను అమెరికాకు పంపించా. ఆక్స్‌ఫర్డ్‌తో అధికారులు ఒప్పందం చేసుకోబోతున్నరు. ఇతర వర్సిటీల ముందు మన ప్రతిపాదనలు ముందుపెట్టబోతున్నారు' అని సీఎం పేర్కొన్నారు.

**ప్రధానికి తెలియకుండా జరగలేదు...**

'మేం దరఖాస్తులో వివరాలు ఇవ్వలేదని బీజేపీ నేతలు తప్పుదోవ పట్టించారు. ఏ అధికారిక పర్యటనను అయినా భారత రాయబార కార్యాలయ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తారు. విమానాశ్రయంలో మేము దిగే నాటి నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు భారత రాయబార కార్యాలయం పర్యవేక్షిస్తుంది. ఇది చాటుమాటుగా పర్యటన కాదు. గతంలో విదేశాంగ కార్యదర్శిగా పనిచేసిన విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు ఈ విషయాలన్నీ తెలుసు. తెలంగాణ సీఎం పర్యటనకు అనుమతిని సమీక్షించకుండా, ప్రధాని దృష్టిలో లేకుండా తిరస్కరించడం జరుగుతుందా? తెలంగాణలో పెట్టుబడులు పెట్టేవారిని శిక్షిస్తామని ప్రపంచానికి సందేశం ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఆర్ఆర్ఆర్, మెట్రో రైలు ఇతర విషయాల్లో తెలంగాణకు సహకరించడం లేదు' అని రేవంత్ మండిపడ్డారు. అనుమతి నిరాకరణపై విలేకరుల సమావేశంలో వివరణ ఇచ్చిన విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి బీజేపీలో చేరాలని ఎద్దేవాచేశారు.

**మోదీ అన్ని దేశాలు తిరగొచ్చు..**

'న్యూయార్క్ మేయర్ మమ్దానీ అసాంఘిక శక్తి కాదు. మేయర్, అమెరికా ఉపాధ్యక్షుడి అపాయింట్‌మెంట్ అధికారికంగా ఖరారు కాకుంటే ఏ కార్యక్రమం జరగదు. మమ్దానీ ఏమైనా మన గల్లీలో ఉన్న కౌన్సిలరా? పోతాపోతా ఇంట్లోకి వెళ్లికూర్చుని మాట్లాడడానికి? కేటీఆర్ అమెరికా, హరీశ్ లండన్ వెళ్లడానికి అనుమతి ఇచ్చారు. నాకు అమెరికా నుంచి ఆహ్వానం ఉంది. హార్వర్డ్‌లో విద్యార్థిగా చదివా. గతంలో మోదీపై తీవ్రమైన ఆరోపణలున్నాయని అమెరికాకు రానీయలేదు. మోదీ ప్రపంచంలోని అన్ని దేశాలు ప్రయాణం చేయొచ్చు.. ఆయన చంద్రమండలం కూడా ప్రయాణం చేసేటట్టు ఉండు' అని సీఎం పేర్కొన్నారు.

**కిషన్‌రెడ్డి జన్మలో సీఎం కాగలడా?**

'కిషన్‌రెడ్డి ఎప్పుడు సీఎం అయ్యారు? ఆయన జన్మలో సీఎం కాగలరా? దేశంలో పీఎం, సీఎం, డీఎంలకు ఇతరులతో వేరే హోదా కలిగి ఉంటారు. కిషన్‌రెడ్డి ఏ హోదాలో అనుమతి కోరితే ఆయనకు అనుమతి నిరాకరించారో నాకు తెలియదు. సీఎంగా నేను విద్య, క్రీడలు, పెట్టుబడుల కోసం వెళ్తే మార్గమధ్యంలో తిరిగి రమ్మని చెప్పడంలో మతలబు ఏమిటి? ప్రొఫెసర్లు మాయా టుడోర్, దేవ్‌జీ యూకేలో ఉన్నారు. అనుమతి ఇచ్చారుగా? ఇందిరా హయాంలో 1975--76 మధ్య ఎమర్జెన్సీ కాలంలో, ఆ తర్వాత 2014లో మోదీ పీఎం అయ్యాక దేశంలో ప్రజాస్వామ్యం క్షీణించిందని మాయా ఓ జర్నల్‌కు వ్యాసం రాశారు. 56 ఇంచీల ఛాతీ అని చెప్పుకునే మీరు ఇతర దేశాలతో మంచి సంబంధాలు కలిగి ఉంటే ఈ అభిప్రాయాన్ని ఎందుకు మార్చలేరు? మోదీ ప్రధాని అయ్యాక పాకిస్తాన్‌కు ఎవరిని అడిగి వెళ్లారు? మీరు పాక్ వెళ్లి వారి ప్రధానిని అలింగనం చేసుకుని బిర్యానీ తినవచ్చు. అధికార

# నీటి పంపిణీపై నిర్ణయం తీసుకోకుండానే కేఆర్ఎంబీ సమావేశం వాయిదా




ఉమ్మడి జలశయాల్లోని నీటి విడుదలపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ ఎలాంటి నిర్ణయానికి రాలేదు. ఎల్?నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటికి మాత్రమే పరిమితం కావాలని నిర్ణయించారు. ఏడాది వరకు రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలపై వచ్చే నెల నాలుగో తేదీన మరోమారు భేటీ అయి చర్చించనున్నారు. వాటాలు, నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తిపై రెండు రాష్ట్రాలు సమావేశంలో భిన్న వాదనలు వినిపించాయి. సమగ్ర ప్రతిపాదనలతో రావాలని రెండు రాష్ట్రాలకు బోర్డు సభ్య కార్యదర్శి సూచించారు.

**సాగుకు నీరిచ్చే పరిస్థితి లేదు**

హైదరాబాద్ జలసౌధ వేదికగా జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం సుదీర్ఘంగా వాడివేడిగా సాగింది. కేఆర్ఎంబీ సభ్యకార్యదర్శి సతీష్ కాంబోజు నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి పాల్గొన్నారు. ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, నాగార్జున్ సాగర్?లో అందుబాటులో ఉన్న నీరు రెండు రాష్ట్రాల అవసరాలపై భేటీలో చర్చించారు. ఎల్?నినో ప్రభావం ఉన్నందున సాగుకు నీరిచ్చే పరిస్థితి లేదని, తాగునీటి అవసరాల కోసం ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని నిర్ణయించారు.

**50 టీఎంసీలు ఇవ్వాలి**

గతంలో కొనసాగిన ఒప్పందం ప్రకారం 66, 34 నిష్పత్తిలో నీరివ్వాలని ఏపీ కోరింది. తాగునీటి అవసరాలు అయినందున వాటాలతో సంబంధం లేకుండా చెరిసగం నీరివ్వాలని తెలంగాణ ప్రతిపాదించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బోర్డుకు సమర్పించిన నీటి అవసరాల ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. తాగునీటి కోసం అక్టోబర్ నెలాఖరు వరకు తమకు 47 టీఎంసీల నీరు ఇవ్వాలని ఏపీ కోరింది. 2027 ఆగస్టు వరకు తమకు తాగునీటి అవసరాల కోసం 50 టీఎంసీలు ఇవ్వాలని తెలంగాణ కోరింది.

**దిగువకు నీరు వదులుతోంది**

తెలంగాణలోని కృష్ణా బేసిన్ ఉన్న హైదరాబాద్ సహా జిల్లాల్లోని రెండు కోట్ల మంది తాగునీటి కోసం వచ్చే ఆగస్టు వరకు 50 టీఎంసీలు అడిగితే అంతకంటె చాలా తక్కువ మంది ఉన్న ప్రాంతానికి అక్టోబర్ వరకే 47 టీఎంసీలు ఎలా అడుగుతారని తెలంగాణ ఈఎన్సీ అభ్యంతరం వ్యకం చేశారు. ఆ నీరంతా ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. మార్గమధ్యలో తమకు చాలా జలశయాలు, చెరువులు ఉన్నాయని, వాటిని నింపుకోవాల్సిన అవసరం ఉందని ఏపీ ఈఎన్సీ తెలిపారు. అటు తెలంగాణ శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువకు నీరు వదులుతోందని ఏపీ అభ్యంతరం తెలిపింది.

**రెండు రాష్ట్రాల భిన్నమైన వాదనలు**

నాగార్జున్ సాగర్?పై ఆధారపడి తాగునీటి అవసరాలు ఉన్నాయని శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా సాగర్ లోకి నీరు వెళ్తోందని తెలంగాణ ఈఎన్సీ తెలిపారు. అయనా ఏపీ కూడా విద్యుత్ ఉత్పత్తి చేసి మరో బేసిన్ కు తరలిస్తోందని అన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఇప్పటికే ఎక్కువ నీటిని తీసుకెళ్తున్నారని, 19 టీఎంసీలకు మించి తీసుకెళ్లడానికి వీల్లేదని తెలంగాణ ఈఎన్సీ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి తాము ప్రతిపాదించిన 22 టీఎంసీలు ఇస్తే సరిపోతుందని ఏపీ ఈఎన్సీ అన్నారు. బోర్డు సమావేశం ఏర్పాటు చేసి అందులో ఓ దశలో ఏపీ ప్రతిపాదించింది. రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించిన నేపథ్యంలో వచ్చే నెల నాలుగో తేదీన మరోమారు త్రిసభ్య కమిటీ సమావేశమై తాగునీటి అవసరాలపై చర్చించాలని నిర్ణయించారు.

"నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో నీటి వాటాలపై చర్చ జరిగింది. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా త్రాగునీటి కోసం మాత్రమే నీటిని వాడుకోవాలని త్రిసభ్య కమిటీలో నిర్ణయించారు. తాగునీటి కోసం 50:50 నిష్పత్తిలో వాడుకోవాలని చెప్పాం. ఏపీ పోతిరెడ్డిపాటు నుంచి ఎక్కువ నీరు వాడుకొందని ఫిర్యాదు చేశాం. సెప్టెంబర్ 4వ తేదీన తాగునీటి అవసరాలపై మాత్రమే చర్చ ఉంటుంది. భవిష్యత్‌లో ప్రవాహాలు వస్తే తదుపరి ఆలోచిస్తాం" - రమేశ్ బాబు, తెలంగాణ ఈఎన్సీ

**కేఆర్ఎంబీ సూచన**

ఎల్‌నినో ప్రభావం ఉన్నందున ఏడాదికి సరిపడా తాగునీటి అవసరాల సమగ్ర వివరాలతో తదుపరి సమావేశానికి రావాలని రెండు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సూచించారు. బోర్డుకు రాష్ట్రాలు ఇవ్వాల్సిన నిధుల అంశం కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

## 'సాంకేతిక ఆధారిత ప్రొఫెషనల్ సేవలకు అంతర్జాతీయ హబ్‌గా హైదరాబాద్'

-మొదటిపేజీ తరువాయి



నైతిక విలువలు, పారదర్శకత అత్యంత కీలకమని పేర్కొన్నారు. బలమైన ఐటీ, సాంకేతిక వ్యవస్థ, అత్యున్నత నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ దేశాలతో మెరుగైన అనుసంధానం హైదరాబాద్‌కు ప్రత్యేక బలాలని మంత్రి చెప్పారు. ఈ అనుకూలతలతో ఏఐ ఆధారిత ప్రొఫెషనల్, న్యాయ సేవలకు హైదరాబాద్ ఒక ప్రధాన అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగే సామర్థ్యం కలిగి ఉందని పేర్కొన్నారు. తెలంగాణను అంతర్జాతీయ నైపుణ్యంతో అనుసంధానించే ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రపంచస్థాయిలో మరింత గుర్తింపు తీసుకొస్తాయని అన్నారు. న్యూయార్క్‌లోని కవేటి లా ఫర్మ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ అటార్నీ డాక్టర్ శ్రీనివాస్ రావు కవేటి, కవేటి ఇంటర్నేషనల్ ఏఐ ఫర్మ్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడాన్ని మంత్రి అభినందించారు. తెలంగాణకు చెందిన డాక్టర్ కవేటికి భారత్‌తో పాటు అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, కెనడా, యూఏఈ దేశాలకు సంబంధించిన అంతర్జాతీయ న్యాయ వ్యవహారాల్లో 35 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని 'ఇంటర్నేషనల్ లీగల్ యాక్సెస్ హబ్'గా తీర్చిదిద్దాలని సంస్థ ప్రతిపాదించింది. భారత్‌లోని వ్యక్తులు, వ్యాపార సంస్థలు, ప్రవాస భారతీయులు, పెట్టుబడిదారులు వివిధ దేశాల్లో న్యాయ సేవలు అందిస్తున్న న్యాయవాదులు, న్యాయ నిపుణులతో అనుసంధానం కావడానికి ఈ కేంద్రం వేదికగా పనిచేయనుంది. అంతర్జాతీయ న్యాయ నిపుణులు హైదరాబాద్‌కు వచ్చిన సందర్భాల్లో ప్రత్యక్ష సంప్రదింపులు, న్యాయ వ్యూహాలకు సంబంధించిన సమావేశాలు నిర్వహించే అవకాశాన్ని కూడా కల్పించనున్నారు. సంస్థ సేవలు వివిధ దేశాల్లోని పలు న్యాయ విభాగాలను కవర్ చేయనున్నాయి. అమెరికాలో ఇమ్మిగ్రేషన్, కుటుంబ చట్టాలు, సివిల్ లిటిగేషన్, అంతర్జాతీయ విడాకులు, కార్పొరేట్, క్రిమినల్ లా అంశాలు; యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇమ్మిగ్రేషన్, కుటుంబ చట్టాలు, సివిల్ లిటిగేషన్; యూఏఈలో కార్మిక పరిహారం, ఉద్యోగ సంబంధిత సమస్యలు, ఒప్పంద వివాదాలకు సంబంధించిన సేవలను అందించనున్నట్లు సంస్థ తెలిపింది. భారత్‌లో కంపెనీ, ట్రేడ్‌మార్క్ చట్టాలు, సివిల్, క్రిమినల్, కార్మిక చట్టాలు, రిట్ పిటిషన్లు, రుణాల రికవరీ, వినియోగదారుల చట్టాలు, స్పెషల్ లీవ్ పిటిషన్లు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలకు సంబంధించిన సేవలను అందించనుంది. హైదరాబాద్ కేంద్రం కార్యకలాపాల్లో న్యాయ సేవల్లో కృత్రిమ మేధను బాధ్యతాయుతంగా వినియోగించడం ప్రధాన అంశంగా ఉండనుంది. ముఖ్యంగా సంక్లిష్టమైన అంతర్జాతీయ న్యాయ వ్యవహారాల్లో లీగల్ రీసెర్చ్, సమాచార సేకరణ, డాక్యుమెంట్ల విశ్లేషణ, డిస్కవరీ, కేసులకు సంబంధించిన ప్రాథమిక మ్యాపింగ్ తదితర అంశాల్లో ఏఐ సహకారాన్ని వినియోగించాలని ప్రతిపాదించారు. అయితే ఏఐ న్యాయవాదులకు ప్రత్యామ్నాయం కాదని, వారికి సహకరించే సాధనంగా మాత్రమే ఉంటుందని సంస్థ స్పష్టం చేసింది. న్యాయ సలహాలు, ప్రాతినిధ్యం వంటి సేవలను ఆయా దేశాల్లో అమలులో ఉన్న చట్టాలు, వృత్తిపరమైన నైతిక ప్రమాణాలకు అనుగుణంగా అర్హత కలిగిన న్యాయ నిపుణులు మాత్రమే అందిస్తారని పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞానం అంతిమంగా ప్రజలకు ఎదురయ్యే అడ్డంకులను తగ్గించడానికి, సేవల్లో సామర్థ్యాన్ని పెంచడానికి, ప్రత్యేక నైపుణ్యంతో కూడిన సేవలను మరింత విస్తృత వర్గాలకు చేరువ చేయడానికి ఉపయోగపడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచస్థాయి ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లతో అనుసంధానించే ఇటువంటి సంస్థలు తెలంగాణను ఆవిష్కరణలు, విజ్ఞాన ఆధారిత సేవలకు అంతర్జాతీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడంలో దోహదపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## 24 నుంచి 36 గంటల్లో సమస్యల పరిష్కారం..

-మొదటిపేజీ తరువాయి




ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్షలో నిజాలను అడిగి తెలుసుకుంటున్నాం. జెన్యూన్‌గా 22ఏలో మా భూములు ఉన్నాయి. ప్రభుత్వ వేలంలో కొనుక్కున్నాం. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ కొందరికి సమస్య ఉంది. కొన్ని భూముల జాబితా క్లియర్ కాగా, మరికొన్ని భూముల ఆర్డర్స్ ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేస్తాం. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన అధికారులు, స్టాంప్స్ రిజిస్ట్రేషన్లు, సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ చేసుకుని అజఖీఇ ప్రాంతంలో రైతులు, భూములున్న ఇతర ఆసాములకు సమస్యలపై అవగాహన కల్పిస్తున్నాం. భూముల సమస్యల పరిష్కారానికి త్వరలోనే జీవో కాపీలు ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేస్తాం. స్లాట్స్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మందివి రిజిస్ట్రేషన్స్ పూర్తవుతాయి. గతంలో 22ఏ కింద గతంలో రిలాక్సేషన్ ఇచ్చిన భూములు మళ్లీ ఆ జాబితాలో వచ్చినా పరిష్కరిస్తాం. కొన్నిచోట్ల దేవాదాయ శాఖ భూములు, భూదాన్ భూములకు స్లాట్స్ బుక్ చేసుకున్నారు. అలాంటి భూములకు రిజిస్ట్రేషన్ చేయడం లేదు. గతంలో స్లాట్స్ బుక్ చేసుకుని పలు కారణాలతో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి ఆ ఛార్జీలను తిరిగి చెల్లిస్తాం. టోల్ ఫ్రీ నెంబర్ 17న ప్రకటించాం. ఆగస్టు 18నుంచి కాల్స్ తీసుకున్నాం. టోల్ ఫ్రీ నెంబర్లను 20కి పెంచాం. మొదటిరోజు 116 కాల్స్ వచ్చాయి. 19న 168, 20న 200 కాల్స్, 21వ తేదీన 360 కాల్స్, 22న 309 కాల్స్ వచ్చాయి. దాదాపు 1162 కాల్స్ లో అగ్రికల్చర్ ల్యాండ్ కు సంబంధించి 614, నాన్ అగ్రికల్చర్ భూముల కోసం 547 కాల్స్ వచ్చాయి. ఈ కాల్స్ లో ఓవర్ లాప్ కాల్స్, రిపీటెడ్ తీసివేస్తే 980 కాల్స్ రాగా.. అగ్రికల్చర్ భూమలకు 547, నాన్ అగ్రికల్చర్ కు సంబంధించి 433 కాల్స్ వచ్చాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 258 కాల్స్, మేడ్చల్ 149, సంగారెడ్డిలో 82, కామారెడ్డిలో 44, భువనగిరిలో 40 కాల్స్ సహా ఇతర జిల్లాల నుంచి కూడా టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చాయి. వీటిలో ప్రభుత్వ భూములు కాకుండా, జెన్యూన్ భూముల రిజిస్ట్రేషన్ ను 24 గంటల నుంచి 36 గంటల్లో పరిష్కరిస్తాం. భవిష్యత్తులోనూ ఫాస్ట్‌ట్రాక్‌లో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్య పరిష్కరిస్తాం. సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన భూముల జాబితా ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ సమస్య లేకుండా చేస్తామని' మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కొందరు ప్రస్తుత పరిస్థితిని అడ్డం పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసుందుకు దొంగ జీవోలు విడుల చేస్తున్నారని మంత్రి పొంగులేటి తెలిపారు. 22-04-2026 తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ సంతకం చేశారని, మాకు ఎందుకు రిజిస్ట్రేషన్ చేయడం లేదని దొంగ జీవో, డాక్యుమెంట్స్ క్రియేట్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. పలు జిల్లాల్లో ఇలాంటి ఫేక్ డాక్యుమెంట్స్, ఫేక్ లెటర్లు, ఫేక్ జీవో పేపర్లు వైరల్ చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫేక్ జీవోలు, డాక్యుమెంట్లు తయారుచేసినట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# కొనిజర్లలో 57 ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

- 2,900 మంది విద్యార్థులకు వారంలో ఆరు రోజులు అల్పాహారం



**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 24 2026:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, చదువుపై ఏకాగ్రతను పెంపొందించే లక్ష్యంతో అమలు చేస్తున్న అల్పాహార పథకం కొనిజర్ల మండలంలో నేటి నుంచి ప్రారంభమైంది. హరే రామ హరే కృష్ణ సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ పథకాన్ని మండలంలోని 57 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించారు. కొనిజర్ల మండలంలో కూడా అల్పాహార పథకాన్ని అమలు చేయాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు. ఈ విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సానుకూలంగా స్పందించి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్వారా అవసరమైన అనుమతులు తీసుకుని పథకాన్ని మండలంలో అమలు చేయడానికి చర్యలు చేపట్టారు.

దీంతో ఆగస్టు 24వ తేదీ సోమవారం నుంచి కొనిజర్ల మండలంలోని మొత్తం 57 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించడం ప్రారంభమైంది. ఈ పథకం ద్వారా 8 హైస్కూల్స్, 4 యూపీఎస్ పాఠశాలలు, 45 ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న సుమారు 2,900 మంది విద్యార్థులకు వారంలో ఆరు రోజుల పాటు అల్పాహారం అందనుంది. ఈ కార్యక్రమం 249 మంది ఉపాధ్యాయుల సమక్షంలో కొనసాగనుంది.

పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఉదయం వేళల్లో పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం వల్ల వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు తరగతి గదిలో చదువుపై మరింత ఏకాగ్రత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.

కొనిజర్ల మండలానికి అల్పాహార పథకాన్ని మంజూరు చేసి అమలు చేయడానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.లకు టీపీసీసీ సభ్యులు వడ్డే నారాయణరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## పాత రేట్లతో పరిహారం వద్దు.. సవరించిన ధరలే చెల్లించాలి

- సీతారామ భూసేకరణ.. పరిహారంపై రైతుల ఆవేదన
- సీతారామ ప్రాజెక్టు భూనిర్వాసిత రైతుల వినతి



**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 24 2026:** సీతారామ ఎత్తిపోతల పథకం కోసం భూములు కోల్పోతున్న తమకు పాత మార్కెట్ విలువల ప్రకారం కాకుండా ప్రస్తుతం అమల్లో ఉన్న సవరించిన మార్కెట్ విలువల ఆధారంగా పరిహారం చెల్లించాలని బురద రాఘవాపురం రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతులు ఏన్కూరు తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం అవార్డు నంబర్ =ఎ.చీశీ.జ/72/2020, తేదీ 17-02-2021 ఆధారంగా సీతారామ ఎత్తిపోతల పథకం కోసం తమ భూముల సేకరణకు 2020లో నిర్ణయించిన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం ఖరారు చేసినట్లు రైతులు తెలిపారు. అయితే అవార్డు జారీ చేసి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు తమకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

భూసేకరణ ప్రక్రియలో జాప్యం జరగడంతో తమ భూముల వివరాలు తిరిగి రెవెన్యూ రికార్డుల్లో నమోదయ్యాయని, ప్రస్తుతం కూడా ఆయా భూముల్లోనే వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని రైతులు పేర్కొన్నారు. వ్యవసాయమే తమకు ప్రధాన జీవనాధారమని, భూములను కోల్పోతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందించాలని కోరారు.

ఇటీవల ప్రభుత్వం భూముల మార్కెట్ విలువను సవరించిందని, సీతారామ ప్రాజెక్టు పరిధిలోని పలు గ్రామాల రైతులకు సవరించిన మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. అయితే తమ విషయంలో మాత్రం 2020లో నిర్ణయించిన పాత మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించేందుకు అధికారులు ప్రయత్నించడం వల్ల తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు.

పక్క గ్రామాల రైతులకు సవరించిన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లిస్తూ, తమకు మాత్రం పాత రేట్లు వర్తింపజేయడం సరికాదని రైతులు అన్నారు. తమ భూముల ప్రస్తుత విలువను పరిగణనలోకి తీసుకుని సవరించిన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం నిర్ణయించాలని కోరారు.

ప్రాజెక్టు పనులకు తాము వ్యతిరేకం కాదని, ప్రభుత్వం న్యాయమైన పరిహారం చెల్లిస్తే తమ భూములను అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పేద రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి, పక్క గ్రామాల రైతులతో సమానంగా తమకు కూడా సవరించిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సీతారామ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతులందరికీ న్యాయబద్ధమైన, సముచితమైన పరిహారం అందించాలని వారు కోరారు.

# ఆర్యభట్ట స్కూల్‌లో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

- వార్డెన్ వేధింపులే కారణమంటున్న తల్లిదండ్రులు..
- వరంగల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స
- ఘటనపై సమాచారం ఇవ్వలేదని ఆరోపణ..
- రూ.5 లక్షలకు పైగా ఖర్చు -- నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్
- బెదిరించి వీడియో తీశారని తల్లిదండ్రుల ఆరోపణ
- గతంలోనూ ఇలాంటి ఘటనలు
- విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్




**సి కే న్యూస్, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్యభట్ట పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హిమాన్షు అనే విద్యార్థి ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ప్రస్తుతం విద్యార్థి వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. తమ కుమారుడు ఆత్మహత్యాయత్నానికి పాఠశాల వార్డెన్ వెంకన్న వేధింపులే కారణమని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏదో ఒక పని చెబుతూ ఇబ్బందులకు గురిచేసేవాడని, కొట్టేవాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**సమాచారం ఇవ్వలేదని ఆరోపణ**

తమ కుమారుడు ఏ సమయంలో ఎలుకల మందు తాగాడో కూడా తమకు తెలియదని, ఘటన జరిగిన విషయాన్ని పాఠశాల యాజమాన్యం తమకు వెంటనే తెలియజేయలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. తమ కుమారుడి ఆరోగ్య పరిస్థితి గురించి కూడా పాఠశాల యాజమాన్యం తమకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వాపోయారు. ఇప్పటివరకు స్కూల్ యాజమాన్యం ఫోన్ చేసి కూడా పరామర్శించలేదని ఆరోపించారు.

**రూ.5 లక్షలకు పైగా వైద్య ఖర్చులు**

విద్యార్థి చికిత్స కోసం ఇప్పటికే రూ.5 లక్షలకు పైగా ఖర్చు అయిందని తల్లిదండ్రులు తెలిపారు. తమకు జరిగిన ఆర్థిక నష్టాన్ని పాఠశాల యాజమాన్యం భర్తీ చేయాలని, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

**బెదిరించి వీడియో తీశారని ఆరోపణ**

తమ కుమారుడిని బెదిరించి, తాను ఎవరి బలవంతం లేకుండానే మందు తాగానని చెప్పిస్తూ వీడియో తీశారని తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరారు.

**విద్యాశాఖ అధికారులపై స్థానికుల ఆగ్రహం**

ఆర్యభట్ట పాఠశాలలో గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు కేవలం తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పాఠశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు భరోసా కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# తొర్రూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**సి కే న్యూస్,తొర్రూరు :** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా జరుగుతుందని, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కూడా సులభతరం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు పొందని కుటుంబాలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పంజా కల్పన, వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ప్రపంచ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో అక్కా తమ్ముడి సత్తా




**సి కె న్యూస్ క్రీడా ప్రతినిది:**తెలంగాణలో నిర్వహించిన తొలి ప్రపంచ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026లో అక్కా తమ్ముడు అద్భుత ప్రతిభ కనబరిచి నాలుగు పతకాలు సాధించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఆగస్టు 21 నుంచి 23 వరకు జరిగిన ఈ అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరపున పాల్గొన్న మాలోత్ సాన్వి రియా, మాలోత్ ఆరుష్ మిథుల్ సత్తాచాటారు.

దేశంలోని 22 రాష్ట్రాలతో పాటు 12 దేశాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. 9వ తరగతి చదువుతున్న సాన్వి రియా 14 ఏళ్లలోపు క్యోరుగి విభాగంలో స్వర్ణ పతకం, పూమ్సే విభాగంలో కాంస్య పతకం సాధించింది.

సాన్వి రియా తమ్ముడు, 3వ తరగతి విద్యార్థి ఆరుష్ మిథుల్ 8 ఏళ్లలోపు క్యోరుగి విభాగంలో స్వర్ణ పతకం సాధించగా, వేగవంతమైన పంచింగ్ విభాగంలో రజత పతకం గెలుచుకున్నాడు.

ఈ ప్రతిష్టాత్మక పోటీలను తెలంగాణ సాంకేతిక మరియు నిర్వహణ విభాగం మేనేజర్, డైరెక్టర్ రాజు రాథోడ్ ఆధ్వర్యంలో అమికల్ క్రీడా అకాడమీ, అమికల్ క్రీడా సమాఖ్య, జేఆర్ అంతర్జాతీయ తైక్వాండో అకాడమీ సంయుక్తంగా నిర్వహించాయి.

చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో నాలుగు పతకాలు సాధించిన సాన్వి రియా, ఆరుష్ మిథుల్ ను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కోచ్‌లు, కుటుంబ సభ్యులు, అభినందనలు తెలిపారు. వీరి విజయం తెలంగాణతో పాటు ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్--కొంపల్లికి గర్వకారణమని పేర్కొన్నారు.

# ఇంద్రమ్మ ఇండ్ల మార్కింగ్ లబ్ధిదారులకు సర్పంచ్ వినోద్ కుమార్ ప్రత్యేక సహకారం...



**మల్దకల్ ఆగస్టు 24:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎల్కూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల మార్కింగ్ ప్రక్రియను స్థానిక సర్పంచ్ వినోద్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రటరీ సుభావతి సమక్షంలో విజయవంతంగా పూర్తి చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేసేందుకు గ్రామ పంచాయతీ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ఇంద్రమ్మ ఇండ్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలాల మార్కింగ్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి అవసరమైన తదుపరి ప్రభుత్వ అనుమతులు, పత్రాల మంజూరులో గ్రామ పంచాయతీ సెక్రటరీ మరియు సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరిస్తారని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్ వినోద్ కుమార్ మరియు సెక్రటరీకి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆదివారం కురిసిన వర్షానికి కూలిన ఇళ్లు

**రోడ్డున పడ్డామని కుటుంబ ఆవేదన**



**ఆగస్ట్ 24 (సీ కే న్యూస్) చేగుంట:**వర్షం కారణంగా చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ఆదివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చాకలి రాములు, పెంకుఇల్లు పై కప్పు గోడ కూలిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన గురయ్యారు, ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంత ఊపిరిపించుకున్నారు, అయితే ఇల్లు కూలిపోవడంతో నివాసం లేక ఆకుటుంబం రోడ్డున పడ్డామని బాధితులు ఆవేద వ్యక్తం చేశారు, నిరుపేదములైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు కోరారు.

## శ్రీ మహంకాళి మాత ఆలయ కమిటీ అధ్యక్షులు సతీష్ కు, సన్మానం



**ఆగస్టు 24 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట పట్టణ కేంద్రంలోని గల ప్రసిద్ధ శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన సంద్రుగు సతీష్, ఆలయ కమిటీ సలహాదారు లింగంలను చేగుంట ప్రెస్ మీడియా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా సంద్రుగు సతీష్, సలహాదారు లింగంలకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు, చైర్మెన్ సతీష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కర్రె రవి, మొజామిల్, ప్రకాష్, అన్నం మహేష్, కొండి శ్రీనివాస్, దేవేందర్, సబ్బాని శ్రావణ్, అజీముద్దీన్, పాల్గొన్నారు.

# రాయపర్తి పీహెచ్‌సీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచన




**సి కే న్యూస్, రాయపర్తి :** రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ)నీపాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మందుల నిల్వ, వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స, వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన మందులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగేలా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని యశస్విని రెడ్డి అన్నారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత, రోగులకు అవసరమైన సౌకర్యాల కల్పన విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతల కోసం పట్టణ కేంద్రంలో స్పీడ్ బ్రేకుల మరమ్మతులు,



**ఆగస్ట్ 24 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట నుండి మెదక్ వెళ్ళే మార్గంలో రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభం కావడంతో చేగుంట పట్టణ కేంద్రంలో ప్రజలకు ఇబ్బందులు కలవకుండా ఉండాలనే ఉద్దేశంతో మెదక్ కలెక్టర్ ఆదేశాల మేరకు చేగుంట ఎస్సై ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి, సిబ్బందితో కలిసి స్పీడ్ బ్రేకులు పరమతులు నిర్మాణం చేపడం జరిగింది,

## జాబ్ ఫ్రాడ్ కేసులో నిందితుడు అరెస్టు, రిమాండ్.

- ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.2.06 లక్షలు మోసం
- ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం
- రూ.35 వేలతో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు
- మొత్తం రూ.2,06,500 తీసుకున్న నిందితుడు
- వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- టౌన్ సీఐ బి సునీల్ కుమార్




**సీకే న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్**
ఆదిలాబాద్ వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ బి. సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్‌కు చెందిన దాప్లే పునం ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు పరిచయస్తుడైన మందని మహేందర్ లోకారి పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం ఇప్పిస్తానని, అందుకు రూ.35,000 ఖర్చవుతుందని నమ్మించాడు.

దీంతో బాధితురాలు తన కుటుంబ సభ్యులతో పాటు స్నేహితుడు మరాపి వివేక్‌కు విషయం తెలియజేశారు. అనంతరం వివేక్ స్నేహితుడైన అభిరామ్ ద్వారా 09.01.2026న ఫోన్‌పే ద్వారా రూ.70,000ను నిందితుడి ఖాతాకు పంపించారు. ఉద్యోగానికి సంబంధించిన పత్రాల ప్రక్రియ, ఉద్యోగాన్ని శాశ్వతం చేయడం తదితర కారణాలు చెబుతూ నిందితుడు విడతల వారీగా మొత్తం రూ.2,06,500 తీసుకున్నాడు.

అయితే ఇప్పటివరకు ఉద్యోగం ఇప్పించకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుంటూ మోసం చేసినట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం నంబర్ 548/2026, సెక్షన్ 318(4) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మి మోసపోవద్దని, ఉద్యోగ నియామకాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరుగుతాయని ఆయన సూచించారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సి కె న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాదు:**
ప్రజావాణిలో వచ్చే అర్జీలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో భూభారతి, చేయూత పింఛను, ఇందిరమ్మ ఇళ్లు, విద్య, వైద్యం, వివిధ శాఖలకు సంబంధించిన 63 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఒకే సమస్యపై దరఖాస్తుదారులు పలుమార్లు అర్జీలు సమర్పించకుండా, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జులపై తీసుకున్న చర్యలపై దరఖాస్తుదారులకు సమాధానాన్ని అందజేయాలన్నారు.



అనంతరం సెన్సెస్ హ్యాండ్ బుక్ తయారీతో పాటు, వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రూ, రాజేశ్వర్, డి.ఆర్.ఓ. స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళను...



**సి.కే న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**
పరామర్శించిన సామ రూపేష్ రెడ్డి.....
అనారోగ్యంతో బాధపడుతున్న ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని బెదోడ గ్రామానికి చెందిన మోజే సునిత అనే మహిళను సోమవారం యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సామ రుపేష్ రెడ్డి ఆధ్వర్యంలో చికిత్స నిమిత్తం అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా మోజే సునిత పరిస్థితిని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ కు వివరించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన ఆమెకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సంబంధిత వైద్యులకు ఆదేశించారు.

గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మోజే సునిత పరిస్థితిని కుటుంబ సభ్యులు ముందుగా యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆమె రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా,ఆమె ఆరోగ్యానికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలియజేశారు.

ఆయన వెంట గ్రామస్తులు మాజీ ఎంపిటిసి మధు గోడే,శ్రీనివాస్,సుభాష్ తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం.. సీఐ సురేష్ గౌడ్




**సీకే న్యూస్, ఆగస్టు 24 ---** ఇల్లందు ప్రతినిధి: యువతను మాదకద్రవ్యాల బారి నుంచి కాపాడి ఇల్లందును డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

డ్రగ్స్ నివారణపై ఇల్లందు పోలీస్ కార్యాలయంలో సోమవారం సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు సభ్యులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. సీఐ సురేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల ఒక వ్యక్తి జీవితం మాత్రమే కాకుండా మొత్తం కుటుంబం నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు. యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, డ్రగ్స్ నిర్మూలనకు ప్రజా ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

గ్రామాలు, వార్డుల్లోని పాఠశాలలు, కళాశాలలు, వీధుల్లో డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, చట్టపరమైన దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని సర్పంచులు, కౌన్సిలర్లు తెలిపారు. బస్టాండ్‌లు, పాన్ షాపులు, మెడికల్ షాపుల వద్ద అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచాలని నిర్ణయించారు.

ఎక్కడైనా గంజాయి విక్రయం లేదా సాగు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు, టోల్‌ఫ్రీ నంబర్ 1908, 8712671111 లేదా ఈగల్‌కు సమాచారం అందించాలని సూచించారు. యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు ప్రతి గ్రామం, ప్రతి వార్డులో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కల్పిస్తామని ప్రజా ప్రతినిధులు తెలిపారు.

ఈ సమావేశంలో ఎస్ఐలు ఉమ, సారంగపాణి, కౌన్సిలర్లు కొర్లపాటి శివకిరణ్, మెరుగు కార్తీక్, కానిస్టేబుళ్లు షేక్ సలీముద్దీన్, పి. నాగేశ్వరరావు, దుర్గాచారి, మహేష్, బన్సీలాల్, రాణి, ఎం. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పెసర కొనుగోళ్లకు కేంద్రాలు ఏర్పాటు చేయాలి




**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 25 2026** కొణిజర్ల : పెసర పంటను ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం కొనిజర్ల స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

రైతులు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసినా.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో దళారులను ఆశ్రయించాల్సి వస్తోందని రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ అన్నారు. దళారులు నిర్ణయించే తక్కువ ధరలకు పెసరను విక్రయిస్తూ రైతులు నష్టపోతున్నారని తెలిపారు.

పంట చేతికొచ్చే ముందే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్దతు ధరకు పంటను సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు పంటల బీమా సౌకర్యం కల్పించి, వ్యవసాయానికి ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు స్వర్ణ రమేష్, తాళ్లపల్లి కృష్ణ, పాముల శ్రీను, సీతారాములు, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సద్గురు శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గారు..



**సి.కె న్యూస్ బోత్ :**బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో ప్రారంభమైన శ్రీ సద్గురు శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమానికి మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గారు హాజరయ్యారు.

ఈ సందర్భంగా శబరిమాత ఆశ్రమంలో అమ్మవారిని,అఖండ జ్యోతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ,ఆయురారోగ్యాలతో,ఉండాలని కోరుకున్నారు .

తుల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావంతో పాటు ఐక్యత,సోదరభావాన్ని పెంపొందిస్తాయని అలాగే యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా మంచిగా చదువుకొని తల్లి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు కనుగుట్ట గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్థుల కోరిక మేరకు చివరి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో కనుగుట్ట గ్రామ సర్పంచ్ ఆకుల అనిత రాజేందర్, ఉప సర్పంచ్ మల్లయ్య,బోథ్ పట్టణ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, గంగమల్లు,శబరిమాత ఆశ్రమ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారుద

## 29న గార్ల లో జరగనున్న ఏఐటీయూసీ జిల్లా 4 వ మహాసభలను జయప్రదం చేయండి

- కార్పొరేట్లకు అనుకూలంగా మోదీ విధానాలు.
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.అజయ్ సారథి రెడ్డి.




**సి కే న్యూస్ తొర్రూర్ :** ఏఐటియుసి మండల మహాసభలను తొర్రూరు పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో బొల్లు శ్రీను అధ్యక్షతన లో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏఐటీయూసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బి అజయ్ సారధి రెడ్డి గారు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు మరియు పటిష్ఠమైన చట్టాలు తీసుకురావాలని, మోడీ అధికారంలోకి వచ్చినాక కార్మికులకు తీవ్ర నష్టం చేసే విధంగా లేబర్ కోడ్లు ఎత్తివేయడం , పని గంటల పెంపు, మరియు కార్మికులకు రక్షణ కరువైందని అన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డును పూర్తిగా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పే కుట్రలను కార్మికలోకం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు,కొత్త కార్మిక కోడ్లు కార్మికుల హక్కులను బలహీనపరిచే సాధనాలుగా మారకూడదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి. అజయ్ సారథి స్పష్టంచేశారు. సామాజికఆర్థిక న్యాయం, సమానత్వం, కార్మిక గౌరవం, సంఘటిత హక్కులపై రాజ్యాంగబద్ధమైన నిబద్ధతను బలోపేతం చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో కార్మిక హక్కులు, సామాజిక న్యాయం, రాజ్యాంగ సమానత్వ పరిరక్షణలో న్యాయవ్యవస్థ ప్రశంసనీయమైన పాత్ర పోషించిందన్నారు. సంస్థాగత అధికారం, ఆర్థిక ప్రయోజనాల ప్రభావానికి న్యాయవ్యవస్థ లోనుకారాదని అజయ్ సారథి పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు శ్రావణ్, గణపురం లక్ష్మణ్, మంగళపల్లి చంద్రయ్య, బొల్లు ఎంకన్న, ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి బిక్షపతి, యాకయ్య, కత్తుల కుమార్, నాగరబోయిన మహేందర్, బత్తుల యాకయ్య, కిరణ్, నకరకంటి వెంకన్న ఇతరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి,

**ఎంపీడీవో చిన్నారెడ్డి ఆధ్వర్యంలో**



**ఆగస్ట్ 24 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల కేంద్రంలో ప్రతి సోమవారం నాడు మండల ప్రజా పరిషత్ యందు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం, ప్రజావాణిలో 07 దరఖాస్తులు వచ్చినవి. 1,రెవెన్యు శాఖా సంబంధించి,
5 దరఖాస్తులు, 2, పంచాయతి రాజ్ డిపార్ట్ మెంట్, 1,
3, పోలీస్ డిపార్ట్మెంట్ సంబంధించి 1 ధరఖాస్తులు ప్రజావాణి యందు వచ్చినవి, అట్టి దరఖాస్తులను సంబందిత శాఖా వారికి ప్రజావాణి సైట్ నందు ఉన్నందున, ఇట్టి ప్రజావాణి యందు మండల స్థాయి అధికారులు ఎంపిడి ఓ టి చిన్నారెడ్డి, తహసిల్దార్ బి బాల లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి ఎం హరి ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి,టి నీరజ, మండల పంచాయతీ అధికారి ఏ ప్రకాష్, హౌసింగ్ ఏఈ ఎండి రియాజుద్దీన్, మిషన్ భగీరథ ఏ ఈ ఎం దివ్యశ్రీ ఎలక్ట్రిసిటి ఏఈ యస్ వంశీ, క్రిష్ణ,ఇరిగేషన్ ఏఈ సిద్ధార్థ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల, ఏపీఎం ఆర్ దుర్గా ప్రసాద్, ఎపియం టి శ్వేత, ఏఈపిఆర్ జే అభినవ్, అటవీ శాఖ జె శ్రీవల్లి, మెడికల్ డిపార్ట్మెంట్ ఎం సంపతి, వెటర్నరీ డిపార్ట్మెంట్ బి కావ్య, సోషల్ వెల్ఫేర్ అధికారి కె రమేష్, సోషల్ వెల్ఫేర్ అధికారి ఏ స్వాతి, బీసీ వెల్ఫేర్ అధికారి ఏ శ్రీనివాస్ ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖ వారు సత్వరమే పరిష్కరించగలరు అని కోరనైనది మరియు ఇట్టి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1, గంటవరకు నిర్వహించునునారు, ఇట్టి ప్రజావాణిలో అన్ని డిపార్ట్మెంట్ వారు విధిగా హాజరవుతారు కావున ప్రజల సమస్యలు ప్రజావాణిలో తెలుపగలరనీ వారు తెలిపారు,

# ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి

- ఫీజుల బకాయిలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రెండు రోజుల దీక్ష
- సంఘీభావంగా పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 24:**హైదరాబాద్: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు గారు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చేపట్టిన రెండు రోజుల దీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి సంఘీభావంగా పాల్గొన్నారు. ఈ దీక్షలో బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీలు ధర్మపురి అరవింద్, నాగేశ్, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, కొమురయ్య, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్, జిల్లా ఇంచార్జీలు ఖ్యాచీ రెడ్డి, బాపు రెడ్డి తదితర నాయకులు దీక్షలో పాల్గొన్నారు. విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బీజేపీ చేపట్టిన పోరాటానికి మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.
పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని, బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. “విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు.. రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి” అని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు

# మధిర లో ఘనంగా కీర్తి డిజిటల్ స్టూడియో ప్రారంభం.



**మధిర ఆగస్టు 24(సికె న్యూస్) ప్రతినిధి** మధిరలో20సంవత్సరాలనుండి అందరి ఆశీస్సులు, ఆదరణ, అభిమానం తో ముందుకు సాగుతున్న కీర్తి డిజిటల్ ఫోటో స్టూడియో ఇప్పుడు సరి కొత్త హంగులతో సెలెబ్రేషన్స్ చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి టౌన్ సీఐ డి రమేష్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ కొత్త పరిజ్ఞానం తో ఫోటో గ్రఫీ రంగంలో ముందుకెళ్తున్నందుకు కీర్తి స్టూడియో అధినేత చిలివేరు సాంబశివరావు,శ్యాంబాబులను అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా కస్టమర్లు,శ్రేయోభిలాషుల అందరి ఆదరణ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము.ఈ సందర్భంగా పెద్దలు శ్రేయోభిలాషులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఈ నెల 27 న గ్రామ, వార్డు సభలు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**సీకే న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాదు:**
రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఈ నెల 27 న గ్రామ, వార్డు సభలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పై అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశ నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి హాజరయ్యారు.
ఈ విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఈ నెల (ఆగస్టు) 27న గ్రామ, వార్డు సభలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలు, బీఎల్వో సూపర్వైజర్లు ఈ ప్రక్రియను సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటరు జాబితా, ఏఎస్‌డీ జాబితాలను తప్పకుండా చదివి వినిపించాలని తెలిపారు. డెత్ కేసులు, షిఫ్టెడ్, డబుల్ ఎంట్రీలు ఏమైనా ఉంటే వాటిని వెంటనే ఏఎస్‌డీ జాబితాలో చేర్చాలని, ఒకవేళ పొరపాటున ఏఎస్‌డీ జాబితాలో వస్తే ఫారం-6 ద్వారా సరిచేయాలని చెప్పారు. ఫారం-6, డిక్లరేషన్ ఫారాలను ముందుగానే సిద్ధం చేసుకుని, ఆయా




సభల్లో ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, జీపీవో, బీఎల్వో, బీఎల్వో సూపర్వైజర్లు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పని చేసి ఓటర్ల జాబితా ప్రక్షాళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల జాబితాను అందరి ముందు చదివి వినిపించి, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందే సమాచారం అందించాలని సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, పర్యవేక్షకురాలు నలంద ప్రియా, తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సారంపల్లి మల్లారెడ్డికి విప్లవ జోహార్లు



**మధిర ఆగస్ట్ 24(సి కె న్యూస్) ప్రతినిధి**
మధిరసిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించిన నేతలు
సిపిఎం సీనియర్ నాయకులు, రైతాంగ ఉద్యమ నేత సారంపల్లి మల్లారెడ్డి గారి మృతికి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అన్నారు.ఈరోజు సిపిఎం డివిజన్ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు విప్లవ జోహార్లు తెలియజేశారు. ఆయన చిత్రపటానికి డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ సారంపల్లి మల్లారెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన నిబద్ధత కలిగిన నాయకులని అన్నారు. పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, వారి హక్కుల సాధన కోసం జీవితాంతం కృషి చేశారని తెలిపారు.
రైతాంగ సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి రైతులను సంఘటితం చేశారని, భూమి, సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర, రైతుల హక్కులు వంటి అనేక సమస్యలపై జరిగిన ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో వ్యవసాయ రంగంపై అపూర్వమైన అనుభవం కలిగిన వ్యక్తిని ప్రాజెక్టులలో ఏ ప్రాజెక్టు ఎంత సామర్థ్యంతో నీటి నిల్వను ఉంచగలరని అంకెలతో సహా చెప్పగలిగిన అపరమేధావని, అలాగే వ్యవసాయ సైంటిస్టులకే క్లాసులు చెప్పగలిగే సామర్థ్యం కలిగిన వ్యక్తి అని రైతాంగ సమస్యలను ఎలా పరిష్కరిస్తే రైతులకు నష్టం కలగకుండా ఉంటుంది అని, రైతుల సమస్యలపై వ్యవసాయంపై అనేక రకాల పుస్తకాలను వ్యాసాలను రాసి ప్రజలకు వ్యవసాయం పట్ల అవగాహన ఏర్పర్చిన వ్యవసాయ రంగ సైంటిస్ట్ అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి, ప్రజల మధ్య ఉంటూ నిరంతరం పోరాడిన నాయకుడిగా మల్లారెడ్డి గుర్తుండిపోతారని పేర్కొన్నారు.
సిపిఎం పార్టీ పట్ల అచంచలమైన నిబద్ధతతో పనిచేసిన ఆయన, ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా పార్టీ సిద్ధాంతాలను, ప్రజా ఉద్యమాల మార్గాన్ని విడిచిపెట్టలేదని అన్నారు. పార్టీ నిర్మాణానికి, రైతు సంఘం బలోపేతానికి, ప్రజా పోరాటాల విస్తరణకు ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు.
మల్లారెడ్డి మరణం సిపిఎం పార్టీకి, రైతు సంఘానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయనను కోల్పోవడం ద్వారా ఒక నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని, ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఉద్యమకారుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.
సారంపల్లి మల్లారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. రైతులు, కార్మికులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలపై మరింత ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తూ, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు , పట్టణ,
మండల కార్యదర్శులు పడకంటి మురళి, మందా సైదులు, పట్టణ మండల కమిటీ సభ్యులు తేలప్రోలు రాధాకృష్ణ, పతంగి నాగయ్య, పెంటి వెంకటరావు, నోములమల్లాచారి, పారుపల్లి సాంబశివరావు, వడ్రానపు మధు, నామల శ్రీను,ఎర్రిబోయిన రాము,తదితరులు పాల్గొన్నారు

# బీసీ కులగణన జరిగే వరకు పోరాటం ఆగదు

- షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్
- “బీసీల కులగణన జరిగితేనే బీసీలకు న్యాయం జరుగుతుంది”
- హైదరాబాద్ లో హనుమంతరావు ఆధ్వర్యంలో ధర్నా
- షాద్ నగర్ నియోజకవర్గ నుండి తరలిన కాంగ్రెస్ బీసీ నేతలు మాజీ ఐపి శివశంకర్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, కౌన్సిలర్లు తదితరులు




**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 24:**హైదరాబాద్: బీసీల సమగ్ర కులగణన జరిగే వరకు పోరాటం ఆగేది లేదని ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు అన్నారు. సోమవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో “బీసీల కులగణన జరిగితేనే బీసీలకు న్యాయం జరుగుతుంది” అనే నినాదంతో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ ధర్నాకు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, కావలి కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రవీణ్, బచ్చలి నరేష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ మాట్లాడుతూ.. భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే కులగణన తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో సామాజిక న్యాయం అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు.
రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారని, జనగణనతో పాటు బీసీల కులగణన కూడా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కులగణనలో బీసీల వివరాలు ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు.
అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో బీసీల కోసం ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీల కులగణన జరిగితేనే వారి జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయని, దాని ఆధారంగా బీసీల అభివృద్ధికి సరైన ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు.
బీజేపీ ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటోందని ఆరోపించిన అందె మోహన్, వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో బీసీ కులగణన కోసం కూడా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కులగణనతోనే బీసీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# రైతులు ఆందోళన చేయవద్దు.. అవసరాల మేరకే యూరియా కొనుగోలు చేయాలి

**ఎరువుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ: ఏఓ శ్వేతకుమారి**




**సి.కె. న్యూస్ రిపోర్టర్ -- కొల్చారం, ఆగస్టు 24**: రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు అవసరమైన మేరకే యూరియాను కొనుగోలు చేయాలని కొల్చారం మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ఎం. శ్వేతకుమారి సూచించారు.
మండలంలో యూరియా సరఫరాపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు.
ఈ సందర్భంగా ఏఓ శ్వేతకుమారి మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీ నుంచి ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఖీఖీూ) ఎరువుల బుకింగ్ యాప్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. యాప్ ప్రారంభ దశలో ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.
రైతులు తమ ప్రస్తుత పంట అవసరాలకు అనుగుణంగా మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. అవసరానికి మించి పెద్ద మొత్తంలో యూరియాను కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం వల్ల ఇతర రైతులకు ఎరువుల కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు.
రబీ సీజన్ కోసం రైతులు ముందుగానే యూరియాను నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి రైతుకు అవసరమైన సమయంలో యూరియా అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.
కొల్చారం మండలంలో రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా అందుబాటులో ఉండేలా ఎరువుల సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని ఏఓ శ్వేతకుమారి పేర్కొన్నారు. రైతులు ఆందోళనకు గురికాకుండా అధికారులకు సహకరించాలని, అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా ఇతర రైతులకు కూడా అందుబాటులో ఉండేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన మాచర్ల గ్రామ సర్పంచ్ గౌ, బుడకల వజ్రమ్మ తిమ్మప్ప...



**గట్టు మండలం ఆగస్టు 24 :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మాచర్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా నేడు మాచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన వారికి పంపిణీ చేయడం జరిగింది సర్పంచ్ వజ్రమ్మ తిమ్మప్ప మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ స్మార్ట్ రేషన్ కార్డు అందుతుంది దయచేసి అపోహాలు నమ్మకుండగా పంచాయతీ కార్యాలయం దగ్గరకు వచ్చి మీ పాత రేషన్ కార్డు చూయించి కొత్త స్మార్ట్ రేషన్ కార్డు పొందాలని సూచించారులి కార్యక్రమంలో పాల్గొన్నవారు మాచర్ల గ్రామ ఉపసర్పంచ్ పెద్దింటి సుదర్శన్ గారు మరియు సెక్రటరీ ముని నాయక్ మరియు వార్డు మెంబర్లు జి రాజేష్ టీ దుల్లన్న ఎండి శక్షావలి మేకల రాజు వై హనుమంత కనీకే వెంకటేష్ కాంట్రాక్టు వి లోకేష్ ఏసీ రాముడు గద్వాల వీరేష్ తెలుగు తిమ్మప్ప అగస్టీన్ శివరాజ్ కురువతాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

- రూ.7 వేల విలువైన మొబైల్ ఫోన్ స్వాధీనం
- గతంలో నిందితుడిపై 8 కేసులు నమోదు
- ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు.




**సి.కే న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద :**ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రిమ్స్ ఆస్పత్రి నందు మొబైల్ ఫోన్ చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. గాంధీనగర్‌కు చెందిన రేంకేవార్ సునీత (48), రిమ్స్ ఆసుపత్రిలో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. ఆగస్టు 23న ఉదయం విధులకు సిద్ధమవుతున్న సమయంలో తన మొబైల్ ఫోన్‌ను ఛార్జింగ్‌కు పెట్టి బాత్‌రూమ్‌కు వెళ్లి తిరిగి వచ్చే సరికి ఫోన్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.
ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు తోషం గ్రామానికి చెందిన జిన్నం కృష్ణ (43), o/శీ శివన్నను అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి చోరీ చేసిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలోనే 8 కేసులు నమోదైనట్లు టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు.
ప్రజలు తమ మొబైల్ ఫోన్లు, విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
ఈ క్రమంలో రిమ్స్ ఆసుపత్రి నందు నిందితుని పట్టుకున్నటువంటి శేషారావు అనే కానిస్టేబుల్ కు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాన్ని, నగదు రివార్డును అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రణయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ ఫ్రాడ్ కేసులో నిందితుడు అరెస్టు, రిమాండ్.

- ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.2.06 లక్షలు మోసం
- ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం
- రూ.35 వేల వేతనంతో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు
- మొత్తం రూ.2,06,500 తీసుకున్న నిందితుడు
- వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- టౌన్ సీఐ బి సునీల్ కుమార్




**సి.కే న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్**
నిందితుడు: మదని మహేందర్, తండ్రి పేరు రాములు, వయస్సు: 43 సంవత్సరాలు, కులం: మున్నూరుకాపు, వృత్తి: డ్రైవర్, నివాసం: శాంతినగర్, ఆదిలాబాద్.
ఆదిలాబాద్ వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ బి. సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్‌కు చెందిన దాప్లే పునం ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు పరిచయస్తుడైన మందని మహేందర్ లోకారి పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం ఇప్పిస్తానని, అందుకు రూ. 35,000 వేతనం నమ్మించాడు.
దీంతో బాధితురాలు తన కుటుంబ సభ్యులతో పాటు స్నేహితుడు మరాపి వివేక్‌కు విషయం తెలియజేశారు. అనంతరం వివేక్ స్నేహితుడైన అభిరామ్ ద్వారా 09.01.2026న ఫోన్‌పే ద్వారా రూ. 70,000ను నిందితుడి ఖాతాకు పంపించారు. ఉద్యోగానికి సంబంధించిన పత్రాల ప్రక్రియ, ఉద్యోగాన్ని శాశ్వతం చేయడం తదితర కారణాలు చెబుతూ నిందితుడు విడతల వారీగా మొత్తం రూ. 2,06,500 తీసుకున్నాడు. అయితే ఇప్పటివరకు ఉద్యోగం ఇప్పించకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుంటూ మోసం చేసినట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం నంబర్ 548/2026, సెక్షన్ 318(4) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.
ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మి మోసపోవద్దని, ఉద్యోగ నియామకాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరుగుతాయని ఆయన సూచించారు.
ఎస్ఐ నాగనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాడు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పివిసి రేషన్ కార్డుల పంపిణీ...




**ధరూర్, ఆగస్టు 24:**జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని చిన్నపాడు గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పివిసి (ౌఎజ) రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ద్వారా అందిన ఈ డిజిటల్ స్మార్ట్ కార్డులు పాత కాగితపు కార్డుల కంటే ఎంతో సురక్షితమైనవని, సులభంగా పాడవకుండా ఎక్కువ కాలం మన్నుతాయని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ సౌకర్యం కల్పించడమే ధ్యేయంగా ఈ పంపిణీ ప్రక్రియ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కొత్త కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, రేషన్ డీలర్లు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో వైభవంగా మార్వాడీల కావడి యాత్ర

- కావడీలోని నీళ్లతో శివయ్యకు అభిషేకాలు ప్రత్యేక పూజలు
- హాజరైన సీఐ నాగార్జున రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్
- పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ నరసింహ గౌడ్



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 24:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీలో మార్వాడి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కావడి యాత్ర వైభవంగా జరిగింది.కొత్తూరు హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన కావడియాత్రలో సుమారు 1000 మందికి పైగా మార్వాడీలు పాల్గొని కావడీలను మోసుకుంటూ పాదయాత్రగా శివాలయం వద్దకు చేరుకొని శివలింగానికి కావడిలోని నీళ్లతో అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సాహిత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ నరసింహ గౌడ్,ఎర్రవెల్లి నాగరాజు చారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కావడి నీళ్లతో అభిషేకాలు చేశారు.అనంతరం కొత్తూరు మున్సిపాలిటీలోని ప్రధాన విధులలో కావడి యాత్రలో పిల్లలు,పెద్దలు,మహిళలు అంతా కాషాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు.ప్రకృతి పట్ల మనకున్న నమ్మకాన్ని చూపించడం,కృతజ్ఞత తెలుపడమే ఈ యాత్ర లక్ష్యమని మార్వాడీలు పేర్కొన్నారు.ఏటా శ్రావణమాసంలో మార్వాడీలు కుటుంబబంధాలు బాగుండాలని,పంటలు పండాలని,వర్షాలు కురవాలని కోరుకుంటూ కావడి యాత్రను చేపడతారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,వీరమొని శ్రీనివాస్ ముదిరాజ్,రవి నాయక్,చింత సాయి తేజశ్వర్,చిల్కామారి నరసింహ,బబ్లు గౌడ్,బండి శ్రావణ్, నరసింహ గౌడ్,మార్వాడి సంఘం నాయకులు అరవింద్ మిర్జా,శర్వణ్ శర్మ,సునీల్ గహ్లోత్,మనోజ్,వైష్ణవ్,జగదీష్ చౌదరి,నేమిచంద్ కచ్ఛ్వా,ఓం ప్రకాశ్,భీమ్ కుమార్,ములారం గోదారా,భవానీ శంకర్,లక్ష్మీకాంత్,దుర్గా పండిట్,నరేంద్ర శర్మ,ఉపేంద్ర సింగ్,టుంటున్ రాయ్, జీ.గుడ్డు మిశ్రా,రాజు సింగ్,దినేష్ శర్మ,రింకు సింగ్, లక్ష్మీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై తక్షణ సహాయం అందించాలి



- ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో 9 ఫిర్యాదులు స్వీకరన
- ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ
- ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని సిబ్బందికి ఆదేశాలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపిఎస్

**సి కె న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్ :**ఆదిలాబాద్ జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపిఎస్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 9 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.
ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని అధికారులు, సిబ్బందితో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.
ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కార్యాలయానికి వచ్చినప్పుడు వారి ఫిర్యాదులను సానుకూలంగా స్వీకరించి, చట్టపరమైన పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.
ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.
ప్రజలు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన 8712659973 నెంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో మండల స్థాయి ప్రజావాణి

మూడు ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు,



**,షాద్ నగర్ నియోజకవర్గ సీకే న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 24:** మండల ప్రజా పరిషత్ కొత్తూరు కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీ సయ్యద్ ఆలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ శ్రీమతి ముంతాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీఓకు సంబంధించి ఒక ఫిర్యాదు రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక ఫిర్యాదు కొత్తూరు మున్సిపాలిటీకి సంబంధించి ఒక ఫిర్యాదు కలిపి మొత్తం మూడు ఫిర్యాదులు స్వీకరించారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రజావాణి కార్యక్రమం ఉపయోగకరంగా మారిందని అధికారులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది



### ధరూర్ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలో , నీలహళ్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.
ధరూర్ మండలం నీలహళ్లి గ్రామానికి చెందిన పెద్ద నరసింహులు మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .
నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .
ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ధరూర్ మండలం నీలహళ్లి గ్రామంలో నూతన గృహప్రవేశం కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని ఇంటి యజమానికి హార్థిక శుభాకాంక్షలు తెలిపి కనుక అందజేశారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.
గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.
ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.
ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .....

**ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...**

ఎన్నో ఏళ్ళ గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచులు అధ్యక్షులు రాజశేఖర్ , సర్పంచ్ రంగారెడ్డి,కౌన్సిలర్ నాగులు యాదవ్, నాయకులు వెంకన్న గౌడ్, కృష్ణ, హనుమంతు, వీరారెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట స్వామి పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ...



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలో అల్లపాడు గ్రామానికి చెందిన వెంకటస్వామి మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది.
ఎమ్మెల్యే వెంటనే జిల్లా సర్పంచులు అధ్యక్షులు రాజశేఖర్, కౌన్సిలర్ నాగులు యాదవ్, మాజీ సర్పంచ్ వీరన్న గౌడ్,నాయకులు వెంకన్న గౌడ్, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సంగాల గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల సహకారంతో కీ. శే.చెట్టుకింది పార్వతమ్మ కళ్యాణ మండపంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం




సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :సంగాల గ్రామంలో కందూరు రామిరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ జోగులాంబ గద్వాల జిల్లా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సంగాల గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల సహకారంతో కీ. శే.చెట్టుకింది పార్వతమ్మ కళ్యాణ మండపంలో ఉచిత కంటి పరీక్షల శిబిరంలి ఏర్పాటు చేయడమైనది

ఈ కార్యక్రమంలో సంగాల గ్రామంతోపాటు జిల్లెడిబండ, మర్లపల్లి, గోనుపాడు, శెట్టి ఆత్మకూరు, మదనపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి సమస్యలు ఉన్నవారు దాదాపుగా 150 మంది వరకు పాల్గొన్నారు. 30 గురికి ఉచితంగా కళ్లద్దాలు ఏర్పాటు చేయనైనది. కంటి సమస్యలు అధికంగా ఉన్న 25 గురిని గుర్తించి సర్జ?రీ కొరకు మహబూబ్ నగర్ ఏనుగొండ లోని కందూరు రామిరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి లో రేపు ఉచితంగా శస్త్ర చికిత్స అందించడానికి ఈరోజు తీసుకవెళ్లడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కృష్ణయ్య, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి డాక్టర్ నళిని, కార్యదర్శి కే. శ్రీహరి, కోశాధికారి టి. తాయన్న లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ శ్రీ అయ్యపురెడ్డి, మెంబర్షిప్ చైర్ పర్సన్ డాక్టర్ శ్రీ మోహన్ రావు బోర్డు మెంబెర్స్ డాక్టర్ మహేష్, బషీర్ అహమ్మద్, లయన్ శ్రీనివాసులు, గోపన్న, నాగరాజు రామాంజనేయులు తో పాటు సంగాల గ్రామ సర్పంచ్ శ్రీ కె. రాజశేఖర్, జిల్లేడు బండ సర్పంచు శ్రీ బి నగేష్, మదనపల్లి సర్పంచు శ్రీ సంజీవులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

ఉచిత కంటి పరీక్షల శిభిరానికి వచ్చిన వారికి ఫంక్షన్ హాల్ ఏర్పాట్లు, అయ్యపు రెడ్డి సంగాల సర్పంచ్ కె. రాజశేఖర్ గారు ఏర్పాటు చేయడం జరిగింది. భోజన సౌకర్యం సంగాలలోని నోబుల్ ఉన్నత పాఠశాల (సీబీఎస్సీ) డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేయడమైనది

## జూలకల్లులో ఘనంగా రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు...



వడ్డేపల్లి మండలం ఆగస్టు 24: జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం జూలకల్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జూలకల్లు గ్రామ సర్పంచ్ రాజు, గ్రామ పంచాయతీ సెక్రటరీ పి.వి.సి., మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేయడంతో పాటు, నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ రాజు మరియు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనేదే తమ ధ్యేయమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం....

**సర్పంచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో విజయవంతం.**



గద్వాల నియోజకవర్గం ఆగస్టు 24: గద్వాల మండలం సంఘాల గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు లయన్స్ కంటి వైద్యశాల సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. స్థానిక సర్పంచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

సర్పంచ్ రాజశేఖర్ ముందుండి గ్రామస్తులను సమీకరించి, శిబిరం విజయవంతం కావడానికి పూర్తి సహకారం అందించారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అలాగే శుక్లాల సమస్య ఉన్న వారిని గుర్తించి, ఉచిత ఆపరేషన్ల కొరకు లయన్స్ కంటి ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్‌కు మరియు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానం చేసిన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 23.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఈరోజు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

పలు కార్యక్రమాలకు హాజరైన సందర్భంగా వలిగొండ మండలం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానం చేసినారు .

ఎమ్మెల్యే కుంభశీ అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండలానికి చేసిన అభివృద్ధి పనులను మీడియా ద్వారా వివరించినారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు బత్తిని సహదేవు గరిసే రవి బద్దం సంజీవరెడ్డి జక్క జంగారెడ్డి భీమా నాయక్ జానకి రాములు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాతర్లపాడులో అభివృద్ధి పనులకు ఈజీఎస్ నిధుల పంపిణీ



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని :చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

పశువుల కోసం నిర్మించిన షెడ్లతో పాటు ఇంకుడు కుంటల నిర్మాణానికి సంబంధించిన బిల్లుల మొత్తాన్ని లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందించారు. గ్రామంలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారెల్లి సురేష్, వార్డు సభ్యుడు గార్లపాటి ఏసుకర్ణ, గ్రామ కార్యదర్శి, సీపీఎం సెక్రటరీ వీరబాబు, ఉపాధి హామీ పథకం సిబ్బంది బాబు, తెరాస నాయకులు సామినేని అప్పారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాపేట్‌లో కొత్త రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి



**రేషన్ కోసం నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది**

నారాయణ పేట జిల్లా, ఆగస్టు 24,సి కె న్యూస్:దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సరస్వతి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరస్వతి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నిరంతరాయంగా రేషన్ కార్డులు మంజూరు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు.

ముస్తాపేట్ గ్రామం ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు పూర్తయినప్పటికీ, గ్రామంలో సుమారు 250 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రేషన్ సరుకులు తీసుకోవడానికి దేశాయిపల్లికి వెళ్లాల్సి వస్తోందని, ముస్తాపేట్ తండా నుంచి దేశాయిపల్లి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామంలోని రేషన్ కార్డుదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముస్తాపేట్‌లోనే నూతన రేషన్ దుకాణాన్ని మంజూరు చేసి ఏర్పాటు చేయాలని సర్పంచ్ సరస్వతి ప్రభుత్వాన్ని కోరారు. దీనివల్ల వృద్ధులు, మహిళలు, ఇతర లబ్ధిదారులకు రేషన్ సరుకులు పొందడం సులభతరం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, జీపీవో గోవర్ధన్, మాజీ ఎంపీటీసీలు అంజిలయ్య గౌడ్, రోషలప్ప, మాజీ సర్పంచ్ లాలప్ప,నరేందర్ గౌడ్, భీంసేన్ గౌడ్, రవి, రాములు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో మెరిసిన ఎంజేపీ బోనకల్ కళాశాల విద్యార్థులు



**విద్యార్థుల ప్రతిభను అభినందించిన ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి సీహెచ్. రాంబాబు, ఖమ్మం జిల్లా డీసీఓ, కళాశాల ప్రిన్సిపాల్ సుష్మ**

సి కే న్యూస్ .బోనకల్ : సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ నెల 21న నిర్వహించిన జిల్లా స్థాయి అసోసియేషన్ అథ్లెటిక్స్ పోటీల్లో ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని ఎంజేపీ బీసీ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించారు.400 మీటర్ల పరుగు విభాగంలో మణిశంకర్, 1000 మీటర్ల పరుగు విభాగంలో శివశంకర్, హైజంప్‌లో విగ్నేష్, షాట్‌పుట్ మరియు డిస్కస్ త్రో విభాగాల్లో రోహిత్ ప్రథమ స్థానాలు సాధించారు.ఈ విజయాలతో విద్యార్థులు ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు.

విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి సీహెచ్. రాంబాబు, ఖమ్మం జిల్లా డీసీఓ, కళాశాల ప్రిన్సిపాల్ సుష్మ, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్రావు, వెంకటేష్ క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## భౌతికకాయాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు హనుమంతు నాయుడు**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు గద్వాల పట్టణం చింతలపేట చెందిన శ్రీకాంత్ నిన్న ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు.... విషయం తెలుసుకొని హాస్పిటల్ కు వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.... వీరి వెంట,శేఖర్ నాయుడు,రాముడు, శ్రీరాములు,తిరుమలేష్,వినయ్,మోహన్,రాము,జయరాముడు,మల్లి రెడ్డి, తిమ్మప్ప,నరసింహులు మరియు తదితరులు ఉన్నారు....

## దాసరిపల్లిలో గృహ నిర్మాణ స్థలాల మార్కింగ్ ప్రారంభం...

**అర్హులందరికీ ఇండ్లు అందిస్తామన్న సర్పంచ్ వెంకటేష్.**



మల్దకల్ ఆగస్టు 24: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోనిదాసరిపల్లి గ్రామంలోని అర్హులైన నిరుపేద లబ్ధిదారులందరికీ గృహ నిర్మాణ లబ్ధి చేకూరుస్తామని దాసరిపల్లి గ్రామ సర్పంచ్ వెంకటేష్ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది మరియు లబ్ధిదారుల సమక్షంలో ఇండ్ల స్థలాలకు సంబంధించిన మార్కింగ్ ప్రక్రియను సర్పంచ్ అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు, గృహ నిర్మాణ సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కేబుల్ ఛానళ్ళ సమస్యలు పరిష్కరించండి

- ఐపీ టీవీలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి
- మీడియా అకాడమీ ఛైర్మెన్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



సి కె న్యూస్ ప్రతినిది:రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నాయకత్వంలో పలువురు కేబుల్ ఛానళ్ళ నిర్వహకులు, ఫెడరేషన్ నాయకులు సోమవారం తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ కార్డుల సమస్య పై చర్చించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఎన్నో ఏళ్ళుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో కేబుల్ నెట్వర్క్ ద్వారా నడుస్తున్న కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని, దీనివల్ల ఆయా ఛానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కొన్నేళ్ళుగా నడుపుతున్న కేబుల్ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో అన్యాయం చేయడం తగదని, ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం లేకపోయినప్పటికీ జర్నలిజం పట్ల వారికున్న మక్కువతో కష్ట నష్టాలకోర్చి నడుపుతున్న కేబుల్ ఛానళ్ళకు ప్రభుత్వం ఇచ్చే ఏకైక అక్రెడిటేషన్లు కూడా సరిగా ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో చాలా కేబుల్ నెట్వర్క్ సంస్థలు కొత్త టెక్నాలజీతో ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) నెట్వర్క్ ద్వారా న్యూస్ ఛానళ్ళను నడుస్తున్నాయని, సీనియారిటీ ఉన్న ప్రతి కేబుల్ ఛానల్ తో పాటు అన్ని అర్హతలున్న కొత్త ఛానళ్ళకు, ఐపీ ఆధారిత న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య కోరారు.కేబుల్ ఛానళ్ళ సంఖ్య, జర్నలిస్టుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కేబుల్ చానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు తగ్గించకుండా,కనీసం గతంలో ఇచ్చిన మాదిరిగా, జిల్లాకు 4, రాష్ట్ర స్థాయిలో 12 కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి అన్నారు. ఇప్పటికే అన్ని అర్హతలతో అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కేబుల్ ఛానళ్ళకు వెంటనే కార్డులు ఇవ్వాలని, ఐపీ నెట్వర్క్ లో నడుస్తున్న న్యూస్ ఛానళ్ళను కూడా గుర్తించి అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం వారు ఛైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్ ఎస్. రవికుమార్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు, వెంకట్, కుమారస్వామి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాఫీలో బొద్దింక.. కస్టమర్ల ఆగ్రహం..

* అసలు అనుమతులు ఉన్నాయా? అదనపు గదులు నిర్మాణం..




రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజల్, ఆగస్టు 24, సి కే న్యూస్ ప్రతినిధిఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయాంజల్ డివిజన్ మన్నెగూడలోని సీఎఫ్‌సీ సెంటర్ కాఫీలో బొద్దింక కనిపించడం కలకలం రేపింది. కస్టమర్ ఆర్డర్ చేసిన బ్లాక్ కాఫీలో బొద్దింక ప్రత్యక్షం కావడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ హోటల్ యాజమాన్యాన్ని నిలదీశారు. రూ.30 చొప్పున టీ, కాఫీలను విక్రయిస్తూ వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని పలువురు కస్టమర్లు మండిపడ్డారు. కాఫీలోనే బొద్దింక కనిపించడం హోటల్‌లో పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా అదనపు గదుల నిర్మాణం చేపట్టారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. హోటల్‌లో పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార నాణ్యతపై సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించాలని కస్టమర్లు డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్రంగా విచారించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీసీటీవీలతో నేరాల నియంత్రణ: ఎల్‌బీనగర్ ట్రాఫిక్ డీసీపీ బి. శ్రీనివాసులు..

నాగోల్‌లో 74 సీసీటీవీ కెమెరాలు ప్రారంభం



రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సి కే న్యూస్ ప్రతినిధి'నేను సైతం 2.0' కార్యక్రమంలో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 74 సీసీటీవీ కెమెరాలను ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ బి. శ్రీనివాసులు, నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ బుధవారం ప్రారంభించారు. కృషినగర్‌లోని పల్లవి డీబీఆర్ అపార్ట్‌మెంట్స్‌లో 30, రాఘవేంద్రనగర్ కాలనీ, తట్టిఅన్నారం డబుల్ బెడ్‌రూమ్, అన్నవరపు సత్యనారాయణ కాలనీల్లో మరో 44 కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో 'నేను సైతం 2.0' ద్వారా ఇప్పటివరకు 2,58,457 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్‌బీనగర్ జోన్‌లో 81,183 కెమెరాలు ఏర్పాటు చేయగా, వీటి ఏర్పాటులో 104 మంది ప్రజలు భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. సీసీటీవీలతో నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుందని అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ బి. నవీన్ రెడ్డి, ఎస్ఐలు పి. శివనాగ ప్రసాద్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా గోర్ సేనకు నూతన కమిటీ ఎన్నిక

* అధ్యక్షుడిగా భూక్యా మత్రు రాథోడ్.. ప్రధాన కార్యదర్శిగా భూక్యా వెంకన్న రాథోడ్





:నర్సంపేట : సి కే న్యూస్ ప్రతినిధి నర్సంపేట: నర్సంపేట వేదికగా నిర్వహించిన గోర్ సేన కమిటీల ఎన్నికల కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.గోర్ సేన రాష్ట్ర నాయకులు గోర్ శిక్వాడీ అధ్యక్షులు అజ్మీరా రాములు నాయక్,గోర్ సేన ఆర్గనైజేషన్ సెక్రటరీ దారావత్ కిషన్ నాయక్, గోర్ గావణ్య బోడ కిషన్ నాయక్ సమక్షంలో వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గోర్ సేన అధ్యక్షుడిగా భూక్యా మత్రు రాథోడ్, ప్రధాన కార్యదర్శి,మీడియా వింగ్ ఇంచార్జ్ గా భూక్యా వెంకన్న రాథోడ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శికి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో గోర్ సేనను మరింత బలోపేతం చేయడంతో పాటు గోర్ (బంజారా) సమాజ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన కమిటీకి సూచించారు.గోర్ సమాజ యువతను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడం,సామాజిక చైతన్యం కల్పించడం,బంజారా సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం, సమాజ హక్కుల కోసం నిరంతరం పోరాడడం తమ ప్రధాన లక్ష్యమని నూతన కమిటీ నాయకులు తెలిపారు.నర్సంపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి గోర్ సేన రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, మండలాల ప్రతినిధులు,యువత, గోర్ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన కమిటీ ఎన్నికతో వరంగల్ జిల్లాలో గోర్ సేన మరింత బలంగా పనిచేస్తుందనే ఆశాభావాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం ఆటో మోటార్ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించినందుకు కృతజ్ఞత తెలియజేసిన జె ఏ సి నాయకులు



సి కే న్యూస్ ప్రతినిధి ఖమ్మం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఆటో మోటార్ వర్కర్స్ జె ఏ సి ఆధ్వర్యంలో ఐ యన్ టి యు సి మోటారు రంగం జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ అధ్యక్షతన జరిగిన కృతజ్ఞత సభలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగళ్ల దీపక్ చౌదరి , పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐ యన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కమర్తపు మురళి, ఐ యన్ టి యు సి నగర అధ్యక్షుడు నరాల నరేష్ మోహన్ నాయుడు మాట్లాడుతూ నిన్న జె ఏ సి నాయకుల తో జరిగిన చర్చలలో ఆటో మోటార్ కార్మికుల సమస్యలు
రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాన ఉంటుందని పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు తెలియజేశారు త్వరలోనే మీసమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని వారు తెలియజేశారు . నాయకులు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు సి ఐ టి యు జిల్లా ఉపేందర్
బి ఆర్ టి యు నాయకులు షేక్ సత్తార్ మియా
టి యు సి ఐ నాయకులు కంకణాల శ్రీనివాస్
టి యన్ టి యు సి నాయకులు గాడు రవీందర్
ఐ ఎఫ్ టి యు నాయకులు శ్రీకాంత్
ఏ ఐ టి యు సి నాయకులు రావుల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఐ యన్ టి యు సి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరేందర్ రెడ్డి నగర అధ్యక్షుడు తోట సైదులు పార్లమెంట్ అధ్యక్షుడు కటకూరి ఉమారావు మరియు యూనియన్ నాయకులు మైస ఆంజనేయులు , ఎమ్ డి రఫీ , లక్ష్మీనారాయణ , ఎస్ కే సలీం , ముల్లర్ , నాయుడు , ఎస్ కే జానీ మియా, మేకల వినోద్, పండు , కృష్ణమాచారి , శేఖర్ , వెంకటేశ్వర్లు , శివరాత్రి నాగేశ్వరావు మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## సర్ ఫేజ్ 2 పై బూత్ లెవెల్ సూపర్ వైజర్ లు, బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

సి కే న్యూస్ ప్రతినిధి ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా అనామలీస్ మరియు నోమ్యాపింగ్ గా నమోదు కాబడిన ఓటర్లకు నోటీసులు ఇవ్వనున్నారని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 65,276, పాలేరు నియోజకవర్గ పరిధిలో 40698, మధిర నియోజకవర్గ పరిధిలో 27834, వైరా నియోజకవర్గ పరిధిలో 22,101,సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 20226 జిల్లా మొత్తంలో 1,76,135 మంది ఓటర్లకు నోటీసులు ఇవ్వనున్నారని. అర్హత గల ప్రతి పౌరునికి వోటు హక్కు కల్పించాలని కావున ఈ తరుణంలో బూత్ లెవెల్ ఏజెంట్లు బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి నోటీస్ పై వోటర్లకు అహగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా ఇటీవల టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మండల , పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను బూత్ లెవెల్ సూపర్ వైజర్ గా నియమించటం జరిగిందని, బూత్ లెవెల్ సూపర్ వైజర్ లు మండలంలోని అన్ని బూత్ లను పరిశీలించాలని, బూత్ లెవెల్ ఏజెంట్లకు తగు సలహా సూచనలు చేయాలని మండల, పట్టణ అధ్యక్షులను పత్రికాముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. అదే విధంగా ది 27-08-2026 న జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ -2026) ప్రక్రియలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారని కావున టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ల ఆదేశానుసారం బూత్ లెవెల్ సూపర్ వైజర్ లు,బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు ఈ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని అందరు పాల్గొని అర్హత గల ప్రతి పౌరుని ఓటు జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని పత్రికాముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.



## చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు



వరంగల్ సి కే న్యూస్ ప్రతినిధివరంగల్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ మిల్స్ కాలనీ మరియు సిసిఎస్ పోలీసలు సంయుక్తంగా సొమవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 12 లక్షల విలువ గల 70.19 గ్రాముల బంగారు అభరణాలు, 527.9గ్రాముల వెండి, 29,875/- రూపాయలు నగదు, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన వరుస దోంగతనాలకు సంబంధించి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు కాగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత,ఐపిఎస్ అదేశాల ప్రత్యేక దర్యాప్తు బృందాలను నియమించడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ప్రత్యేక దృష్టి సారించి నేర విచారణ చేయడం జరిగింది. గత కాలంగా జరిగిన చోరీలను విశ్లేషణ చేయగా ఈ రోజు ఉదయం ఒక అనుమానిత వ్యక్తిని అదుపులో తీసుకోని విచారించగా మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీలకు సంబందించి కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి.
ఆశిష్ శ్రీనివాస్ రెడ్డిమల్ల,(27) నివాసం పెద్దపల్లి, తెలంగాణ రాష్టం, ప్రస్తుతం మహరాష్ట్ర లోని చంద్రపూర్‌లో నివాసం వుంటున్న నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాని తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడినట్లుగా ప్రాధమిక విచారణలో వెల్లడైంది. ఈ రోజు ఉదయం మీల్స్ కాలనీ పోలీసులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో అరెస్టు నిందితుడు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోని విచారించగా నిందితుడు పగటి సమాయల్లో తాళం వేసివున్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు 2024, 2025 మహారాష్ట్రలో మొత్తం నాలుగు చోరీలకు పాల్పడటంతో నిందితుడిని మహరాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించగా, బెయిల్‌పై జైలు విడుదలయినాడు.
నిందితుడు జైలు నుండి విడుదల ఆయిన అతనిలో ఎలాంటి మార్పురాకపోవడం మరో మారు నిందితుడు ఈ సంవత్సరం మీల్స్ కాలనీ పరిధిలోని శివనగర్, ఎస్.ఆర్.ఆర్ నగర్ ప్రాంతంలో తాళం వేసి వున్న ఇండ్లల్లో వరుస చోరీలకు పాల్పడినట్లుగా నిందితుడు విచారణలో వెల్లడించాడు.
చోరీకి పాల్పడిన అంతర్ రాష్ట్ర నిందితుడి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ రామకృష్ణ,మీల్స్‌కాలనీ ఇన్స్ స్పెక్టర్ స్వామి, ఎస్. ఐ మహేష్, ఏ. ఏ.ఓ సల్మాన్ పాషా తో పాటు క్రైంగ్ సిసి ఎస్. మీల్స్ కాలనీ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు
దారా కవిత
సెంట్రల్ జోన్ డిసిపి

## 22-ఏ భూముల విషయంలో బ్రోకర్లను నమ్మి మోసపోవద్దు: జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి..



రంగారెడ్డి జిల్లా, సి కే న్యూస్ ప్రతినిధి 22-ఏ జాబితాలో ఉన్న భూములు, భూ భారతి రికార్డులకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి సూచించారు. కొందరు మధ్యవర్తులు, బ్రోకర్లు భూ రికార్డులను సరిచేస్తామని, 22-ఏ జాబితా నుంచి భూములను తొలగిస్తామని, భూ భారతి ద్వారా హక్కులు కల్పిస్తామని చెబుతూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. భూమి కొనుగోలు చేసే ముందు లేదా లావాదేవీలు నిర్వహించే ముందు సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి సర్వే నంబర్, భూమి స్థితి, 22-ఏ జాబితా వివరాలు, భూ భారతి రికార్డులు, ఇతర చట్టపరమైన అంశాలను అధికారికంగా నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయిస్తామని చెప్పే బ్రోకర్లకు ఎలాంటి డబ్బులు చెల్లించవద్దన్నారు. భూ సమస్యలపై సంబంధిత తహసీల్దార్ కార్యాలయం లేదా అధికారిక రెవెన్యూ కార్యాలయాలను సంప్రదించి స్పష్టత పొందాలని కోరారు.

## వినాయక చవితి ప్రకృతి పండగ: మధుయాష్కీ గౌడ్

రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సి కే న్యూస్ ప్రతినిధి:వినాయక చవితి అంటే ప్రకృతిని పూజించే పండగ అని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతి విగ్రహాల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఏర్పాటు చేసే వినాయక మండపాల్లో మట్టి గణపతి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజ మట్టితో తయారు చేసిన గణపతులను పూజించాలని పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా సంప్రదాయాలను కాపాడటంతోపాటు పర్యావరణం, జలవనరులను పరిరక్షించవచ్చన్నారు. మట్టి గణపతులను నిమజ్జనం చేయడం ద్వారా ప్రకృతికి ఎలాంటి హాని కలగకుండా పండగను నిర్వహించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా 'మట్టి గణపతికి జై' అంటూ పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, మకుటం సదాశివుడు, భావన శ్రీనివాస్, ఎన్. శరత్‌బాబు, మహేష్, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.